క్లుప్తంగా

గుడ్డుతో మెరుగైన ఆరోగ్యం



గుడ్డు ఆకారంలోని చిత్రాన్ని ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పాతపట్నం: గుడ్డులో ఉండే విటమిన్‌–ఏ మనిషి ఎదుగుదలకు ఉపయోగపడుతోందని పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్‌.వైకుంఠరావు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ గుడ్డు దినోత్సవం సందర్భంగా పాఠశాలలో గుడ్డు తినడం వల్ల చేకూరే లబ్ధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుడ్డు విటమిన్‌ డీ మినరల్స్‌ను గ్రహించి ఎముకల ఆరోగ్యానికి, ద్రుఢత్వానికి ఉపయోగపడుతోందన్నారు. గుడ్డును తినడంవల్ల మెరుగైన ఆరోగ్యం సాధ్యమన్నారు. సైన్సు ఉపాధ్యాయుడు ఎన్టీ రామారావు ఉన్నారు.

ఉత్సాహంగా ఫ్రెషర్స్‌ డే



డ్యాన్స్‌ చేస్తున్న విద్యార్థినులు

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ సీనియర్‌ విద్యార్థులు శుక్రవారం ఫ్రెషర్స్‌ డేను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి చేశారు. ముందుగా నిర్వహించిన సమావేశంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌ శాంతి హేమ్‌ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, బాగా చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అధ్యాపకులు రవికుమార్‌, పి.అన్నాజీరావు తదితరులు పాల్గొన్నారు.

అడ్డంగిలో వైఎస్సార్‌ పొలంబడి



పొలంబడి నిర్వహిస్తున్న అధికారులు

కొత్తూరు: ఎర పంటలతో వరి పంటలకు రక్షణ ఉంటుందని కొత్తూరు వ్యవసాయ సబ్‌ డివిజన్‌ ఏడీఏ రాజగోపాలరావు అన్నారు. అడ్డంగిలో వైఎస్సార్‌ పొలంబడి కార్యక్రమాన్ని ఏవో శ్రీనివాసరావు గిరిజన రైతులతో శుక్రవారం నిర్వహించారు. వరి సాగు చేస్తున్న పొలం గట్లపై చీడపీడలకు ఎర పంటగా బంతి మొక్కలు నాటడం ద్వారా సత్ఫలితాలు ఉంటాయన్నారు. వ్యవసాయ సహాయకురాలు శ్రీలక్ష్మి, ఆనంద్‌ పాల్గొన్నారు.

ఆలయానికి రోడ్డు నిర్మాణం



రోడ్డును నిర్మించుకుంటున్న గ్రామస్తులు

పాతపట్నం: తెంబూరు గ్రామ శివార్లోని చింతల పోలమ్మతల్లి ఆలయానికి గ్రామస్తుల సహకారంతో శుక్రవారం రోడ్డు నిర్మాణం చేపట్టారు. స్థానికుల ఆర్థిక సహకారంతో ఆలయానికి వెళ్లేందుకు నాలుగు అడుగుల వెడల్పున రోడ్డును నిర్మించుకున్నామని సర్పంచ్‌ బెనియా వెంకట రమణ తెలిపారు. ఆలయానికి వెళ్లాలంటే రైల్వే ట్రాక్‌ దాటి, పొలం గట్టుపై నుంచి వెళ్లాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు సమస్య తీరిందన్నారు. హైస్కూల్‌ ఉపాధ్యాయుడు పెడాడ మన్మథరావు, గిట్టింగి నాగభూషణ, పట్నం చిన్నారావు, నీలయ్య పాల్గొన్నారు.

అల్లం సాగుపై శిక్షణ



అల్లం పంటను పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

కొత్తూరు: అల్లం సాగుపై అవగాహన ఉంటే అధిక దిగుబడులు సాధ్యమని కృషివిజ్ఞాన కేంద్రం ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్‌ హరికుమార్‌ అన్నారు. అడ్డంగి గిరిజన గ్రామంలో అల్లం సాగుపై గిరి రైతులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తొలకరి మొదటి వానలో పొలాలు చదును చేసుకొని అల్లం సాగు చేసుకోవాలని సూచించారు. అనంతరం కృషివిజ్ఞాన కేంద్రం ద్వారా గిరిజన రైతులకు ఉచితంగా పంపిణీ చేసిన బంతి మొక్కలను పరిశీలించారు. ఏడీఏ రాజగోపాలరావు, గొట్టిపల్లి వ్యవసాయ సహాయకురాలు శ్రీలక్ష్మి, సవర ఆనంద్‌, నారాయణ పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిరోధక చట్టంపై అవగాహన

కొత్తూరు: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బెడ్స్‌ ఎన్‌జీవో చిల్డ్రన్‌ ఫౌండేషన్‌ కోఆర్డినేటర్‌ జి.జగన్నాథం అన్నారు. కొత్తూరులోని శ్రీరాజ్‌ శ్రీనివాస్‌ ఇంగ్లిష్‌ మీడియం ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాల నిరోధక చట్టంపై శుక్రవారం అవగాహన కల్పించారు. బాల్యవివాహాల రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడం అందరి బాధ్యత అన్నారు.

ప్రజారోగ్య సంరక్షణే సురక్ష లక్ష్యం



ఆమదాలవలస రూరల్‌: తోటాడలో మాట్లాడుతున్న స్పీకర్‌ తమ్మినేని సీతారాం

ప్రజారోగ్య సంరక్షణే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. వైఎస్సార్‌ కాంగ్రెస్‌ ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నరసన్నపేట, ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయగా ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. పౌష్టికాహార ప్రదర్శనలను నాయకులు సందర్శించారు. ఆమదాలవలస మండలం తోటాడ గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్‌ శిబిరాన్ని శాసనసభ స్పీకర్‌ తమ్మినేని సీతారాం సందర్శించారు. ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు.



జలుమూరు: అల్లాడలో పౌష్టికాహార ప్రదర్శనను పరిశీలిస్తున్న తహసీల్దార్‌ సత్యం తదితరులు



నరసన్నపేట మూడో సచివాలయం పరిధిలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎల్‌.ఎన్‌.పేట: యంబరాం వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న తూర్పుకాపు కార్పొరేషన్‌ చైర్మన్‌ మామిడి శ్రీకాంత్‌



సారవకోట: అవలింగిలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది



మెళియాపుట్టి: జోడూరు వైద్య శిబిరంలో పాల్గొన్న సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు



బూర్జ: కొల్లివలసలో రోగులకు మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది



హిరమండలం: రుగడలో పౌష్టికాహార ప్రదర్శనను పరిశీలిస్తున్న నాయకులు



కొత్తూరు: కుంటిభద్రలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సరుబుజ్జిలి: తెలికిపెంట మందులు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



పొందూరు: గోరింటలో వైద్యులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్‌

ప్రతి కుటుంబ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ప్రజలకు సంక్షేమాన్ని వివరిస్తున్న స్పీకర్‌ తమ్మినేని సీతారాం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో స్పీకర్‌ తమ్మినేని

సరుబుజ్జిలి: ప్రతి కుటుంబ సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని స్పీకర్‌ తమ్మినేని సీతారాం అన్నారు. రొట్టవలస గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. నాలుగున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని తెలియజేశారు. ప్రజలు చెప్పిన సమస్యలను అధికారులతో చర్చించి క్షేత్రస్థాయిలోనే పరిష్కరించారు. కుల, మతాలకు, పార్టీలతో సంబంధం లేకుండా గ్రామసచివాలయం, వలంటీర్ల ద్వారా పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందించడం గొప్ప విషయమన్నారు. ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనించాలంటే ప్రజలంతా ముఖ్యమంత్రి జగన్‌కు బాసటగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, వైస్‌ ఎంపీపీ లావేటి అనిల్‌కుమార్‌, మండల పార్టీ కన్వీనర్‌ బెవర మల్లేశ్వరరావు, బీసీ సెల్‌ జిల్లా అధ్యక్షుడు మూడడ్ల రమణ, కొత్తకోట పీఏసీఎస్‌ చైర్మన్‌ కొవిలాపు చంద్రశేఖర్‌, ఎస్సీ కార్పొరేషన్‌ డైరెక్టర్‌ ఎడ్ల ఈశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శి బాన్న రాము, స్థానిక సర్పంచ్‌ మూడడ్ల భద్రమ్మ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ప్రయోజనం

సరుబుజ్జిలి: ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అనేక ప్రయోజనాలు ఉంటాయని రావివలస, పాలవలస సర్పంచ్‌లు వండాన కృష్ణ, గజ్జన మోహనరావు అన్నారు. మండలంలోని ప్రకృతి వ్యవసాయ గ్రామమైన రావివలసలో కేఎఫ్‌డబ్ల్యూ ప్రకృతి టీమ్‌ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో శుక్రవారం పర్యటించి రైతులకు సాగు విధానంపై అవగాహన కల్పించారు. ప్రకృతి టీమ్‌ సభ్యులు జగదీష్‌, సూర్యనారాయణ, యూనిట్‌ ఇన్‌చార్జి జగన్‌, మన్మథరావు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మంచినీటి సౌకర్యం

- స్పీకర్‌ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్‌: గ్రామాల్లో ప్రతి ఇంటికి మంచినీటిని అందించడమే లక్ష్యంగా వైఎస్సార్‌ కాంగ్రెస్‌ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని స్పీకర్‌ తమ్మినేని సీతారాం అన్నారు. నెల్లిపర్తి, గొల్లపేట గ్రామాల్లో జలజీవన్‌ మిషన్‌ పథకం ద్వారా రూ. 79 లక్షలతో నిర్మించనున్న ఇంటింటికీ కుళాయి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీరు అందిస్తామన్నారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. సర్పంచ్‌ మానుకొండ రాజేశ్వరి, వైస్‌ ఎంపీపీ మానుకొండ ధనలక్ష్మి, పీఏసీఎస్‌ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, డైరెక్టర్‌ తిర్లంగి రామారావు, పార్టీ నాయకులు చిలకలపల్లి సురేష్‌, సోమరాజు తేజేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్‌ డీఈ పి.పి.సూర్యనారాయణ, జేఈ ఎం.చంద్రమౌళి, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.



నెల్లిపర్తిలో కుళాయి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్‌ సీతారాం

రొట్టవలసలో కుళాయిలు ప్రారంభం

సరుబుజ్జిలి: రొట్టవలస గ్రామంలో జలజీవన్‌ మిషన్‌ ద్వారా రూ. 95 లక్షలతో నిర్మించిన ఇంటింటికీ మంచినీటి కుళాయిలను స్పీకర్‌ తమ్మినేని సీతారాం శుక్రవారం ప్రారంభించారు. మండల ప్రత్యేకాహ్వానితుడు కె.వి.జి.సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్‌ బెవర మల్లేశ్వరరావు, జిల్లా బీసీ సెల్‌ అధ్యక్షుడు మూడడ్ల రమణ, స్థానిక సర్పంచ్‌ మూడడ్ల భద్రమ్మ పాల్గొన్నారు.

వంట పాత్రల పరిశీలన

హిరమండలం: జగనన్న గోరుముద్ద పథకాన్ని పక్కాగా అమలు చేయాలని ఎంఈవో రాంబాబు అన్నారు. పాఠశాలలకు అందజేసేందుకు మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో సిద్ధంగా ఉన్న వంట పాత్రలను శుక్రవారం పరిశీలించారు. త్వరలోనే పాఠశాలలకు అందజేస్తామన్నారు.



వంటపాత్రలు పరిశీలిస్తున్న రాంబాబు



బోధనను పరిశీలిస్తున్న ఎంఈవో శ్రీనివాసరావు

పాఠశాలలో వార్షిక తనిఖీలు

కొత్తూరు: మెట్టూరు బిట్‌–3 ఆర్‌ఆర్‌ కాలనీలోని ఇరపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంఈవోలు గోవిందరావు, శ్రీనివాసరావు శుక్రవారం వార్షిక తనిఖీలు చేపట్టారు. ఇంగ్లిష్‌, మ్యాథ్స్‌ ల్యాబ్‌ల నిర్వహణ బాగుందన్నారు. రికార్డులు నిర్వాహణను పరిశీలించారు. సీఆర్‌ఎంటీలు బిందు, వెంకటరావు, ఆఫీస్‌, రాజేష్‌ ఉన్నారు.

ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోండి



నాయకులతో మాట్లాడుతున్న ఆర్‌వో జయదేవి

నరసన్నపేట: కొత్తగా ఓటు హక్కు పొందాలనుకునే వారు 18 సంవత్సరాలు నిండితే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని నరసన్నపేట ఆర్‌వో జయదేవి అన్నారు. స్థానిక తహసీల్దార్‌ కార్యాలయంలో శుక్రవారం రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో సమావేశం నిర్వహించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైతే ఓటు హక్కు కల్పిస్తామన్నారు. అలాగే ఓటర్ల జాబితా డ్రాఫ్ట్‌ పబ్లికేషన్‌ను ఈ నెల 27వ తేదీన నిర్వహిస్తామన్నారు. అందరి అనుమతితోనే కొన్ని ఓట్లను తొలగిస్తున్నామని.. దీంట్లో ఎటువంటి అనుమానాలకు ఆస్కారం లేదన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు బార్ల వేణుగోపాలరావు, పొన్నాన దాలినాయుడు, చింతు రామారావు, నేతింటి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రణాళికతో ముందుకు సాగాలి



అవగాహన కల్పిస్తున్న శ్రీనివాసరావు

సరుబుజ్జిలి: పదో తరగతి విద్యార్థులు ప్రణాళికతో ముందుకు సాగాలని ఎంఈవో–2 కంచరాపు శ్రీనివాసరావు అన్నారు. పరీక్షల సన్నద్ధత కోసం స్థానిక జడ్పీ హైస్కూల్‌ విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సరుబుజ్జిలి స్కూల్‌కాంప్లెక్స్‌ చైర్మన్‌ బొత్స వెంకటరమణ, సీఆర్‌ఎంటీ బెండి చిన్నారావు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

పాతపట్నం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంఈవోలు శ్రీధర్‌, తిరుమలరావులు అన్నారు. పాతపట్నం ప్రభుత్వ మోడల్‌ స్కూల్‌లో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్నం భోజనాన్ని శుక్రవారం పరిశీలించారు. మెనూను సక్రమంగా అమలు చేయాలన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రిన్సిపాల్‌ కె.వి.రత్న కుమారి, ఎస్‌ఎంఎస్‌ చైర్మన్‌ ధనుంజయ ఉన్నారు.

వయోజన విద్యా కేంద్రం ప్రారంభం

ఎల్‌.ఎన్‌.పేట: ప్రతిఒక్కరు చదువు కోవడం వలన సమాజం అభివృద్ధి చెందుతోందని స్వచ్ఛ హృదయ సేవా వికాస సంస్థ జిల్లా కోఆర్డినేటర్‌ ఎం.భీష్మ అన్నారు. కవిటి గ్రామంలో డాక్టర్‌ పైడి మోజేస్‌రాజు ఆధ్యక్షతన వయోజన విద్య కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. వయోజనులకు నోట్‌ పుస్తకాలు, లైట్లు, పలకలు, అభ్యాసన పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో బొత్స జయకుమారి, పాస్టర్‌ దానియోల్‌రాజు పాల్గొన్నారు.



పుస్తకాలు, పలకలు అందజేస్తున్న సంస్థ సభ్యులు

నాడు–నేడు పనులు పరిశీలన

నరసన్నపేట: మనబడి నాడు–నేడు పనులు నాణ్యతగా చేపట్టాలని ఎంఈవోలు యు.శాంతారావు, దాలినాయుడు అన్నారు. నరసన్నపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల తరగతి గది శ్లాబ్‌ పనులను శుక్రవారం పరిశీలించారు. నిబంధనల మేరకు సిమెంటు వినియోగించాలని సూచించారు. మండలంలో 36 పాఠశాలల్లో నాడు–నేడు పనులు జరుగుతున్నాయని చెప్పారు లుకలాం, నరసన్నపేటతో పాటు పలు స్కూళ్లలో 16 అదనపు తరగతి గదుల నిర్మాణం జరుగుతోందన్నారు. ఏఈ చంద్రమౌళి, హెచ్‌ఎం వెంకటరావు ఉన్నారు.



శ్లాబ్‌ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎంఈవోలు

బదిలీ ఉపాధ్యాయుడుకి సత్కారం

ఎల్‌.ఎన్‌.పేట: కవిటి ప్రాథమిక పాఠశాలలో 11 సంవత్సరాలుగా ఎంతో మంది పిల్లలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిన రావాడ కృష్ణారావు మాస్టారు సేవలు ఎప్పటికీ మరిచిపోలేమని పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు కొనియాడారు. ఇటీవలి జరిగిన బదిలీల్లో ఇదే మండలం బొత్తాడసింగి పాఠశాలకు బదిలీపై వెళ్లిన కృష్ణారావును శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు ఎస్‌.జయరాం, జి.శ్రీరామచంద్రమూర్తి ఉన్నారు.

రేపటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

మెళియాపుట్టి: చాపర రాజరాజేశ్వరీ పీఠంలో ఈనెల 15 నుంచి 24వ తేదీ వరకు దసరా శరన్నరాత్రి ఉత్సవాలు, శ్రీచక్రపూజలు నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి వనమాలి వెంకట రమణమూర్తి శర్మ శుక్రవారం తెలిపారు. తొమ్మిది రోజుల పాటు రోజూ వెయ్యి మందికి నిత్య అన్నదానం చేస్తామన్నారు. 20న సరస్వతీ పూజ, చివరిరోజు రాత్రి ఎనిమిది గంటల వరకు లలితా హోమం నిర్వహిస్తామన్నారు.

పోషకాహారంపై అవగాహన

బూర్జ: పోషకాహారంపై అందరూ అవగాహన పెంపొందించుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు అన్నారు. బూర్జ ఐసీడీఎస్‌ ప్రాజెక్టు సీడీపీవో ఎస్‌.గీత ఆధ్వర్యంలో శుక్రవారం గుత్తావల్లి ఐసీడీఎస్‌ సెక్టార్‌ సూపర్‌వైజర్‌ పి.రత్నం, సిబ్బంది పౌష్టికాహారాన్ని కొల్లివలస గ్రామ సచివాలయం ప్రదర్శించారు. గుత్తావల్లి సెక్టార్‌ అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలలకు సెలవు..ఇళ్లకు విద్యార్థులు



పెద్దమడి గిరిజన బాలికల సంక్షేమ పాఠశాల వద్ద విద్యార్థులను తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్న వాహనాలు

మెళియాపుట్టి: దసరా కారణంగా ఈ నెల 14 నుంచి 24వ తేదీ వరకు ప్రభుత్వం పాఠశాలలకు సెలవులను ప్రకటించింది. దీంతో మండలంలోని పలు గురుకులాలు, హాస్టళ్ల విద్యార్థులు శుక్రవారం సాయంత్రం నుంచే ఇళ్లకు బయలుదేరారు. 11 రోజుల పాటు సెలవులు ఇవ్వడంతో తల్లిదండ్రులు పిల్లలను తీసుకెళ్లేందుకు పాఠశాలలకు వచ్చారు. దీంతో పాఠశాలల వద్ద సందడి వాతారణం నెలకుంది.

జిల్లేడు ద్రావణంతో తెగుళ్ల నివారణ



జిల్లేడు ద్రావణాన్ని తయారు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

కొత్తూరు: వరి పైరుకు జిల్లేడు ద్రావణం పిచికారీ చేయడం వల్ల సూక్ష్మ పోషకాల నుంచి వ్యాపించే పలు రకాల తెగుళ్లను నివారించగలమని వ్యవసాయ సలహా మండలి సభ్యుడు అంపిలి బుచ్చిబాబు, మండల యాంకర్‌ జగన్‌, ఎంటీ సూర్యనారాయణ అన్నారు. గూనభద్ర ఆర్‌ఆర్‌ కాలనీలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా శుక్రవారం జిల్లేడు ద్రావణం తయారీ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. వీఏఏ బెజ్జిపురపు రాజేష్‌కుమార్‌, ధర్మాన ధర్మారావు పాల్గొన్నారు.

సచివాలయ నిర్మాణాలు పూర్తి చేయాలి



పాతపట్నం: తెంబూరు గ్రామ సచివాలయాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో జయంత్‌ ప్రసాద్‌

పాతపట్నం: మండలంలోని వివిధ దశల్లో ఉన్న గ్రామ సచివాలయాల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీవో పి జయంత్‌ ప్రసాద్‌ అన్నారు. తెంబూరు గ్రామ సచివాలయాన్ని శుక్రవారం సందర్శించి రికార్డులు పరిశీలించారు. రొంపివలస, పాతపట్నం–1, తెంబూరు గ్రామ సచివాలయాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈవోపీఆర్డీ కృష్ణారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నెపు ఉమామహేశ్వరరావు, బెనియా వెంకటరమణ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.